క్లుప్తంగా

ఉమాభారతికి గోల్డ్‌మెడల్



గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ అందుకుంటున్న ఉమాభారతి

రామన్నపేట : మండల కేంద్రానికి చెందిన లగ్గోని ఉమాభారతి హైదరాబాద్ తెలుగు విశ్వ విద్యాలయం నుంచి గోల్డ్‌మెడల్ అందుకుంది. పీజీ తెలుగులో అత్యధిక మార్కులు సాధించిన ఉమాభారతికి శనివారం గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ గోల్డ్‌మెడల్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉమాభారతిని పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

పోలీసు అమరులకు ఘన నివాళి



పోలీస్‌స్టేషన్ ఆవరణలో అమరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోలీసులు

గుండాల : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పోలీసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ యాకన్న, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, శ్రీను, పీసీలు నరేష్, ప్రవీణ్, నవీన్, లక్ష్మీప్రసన్న, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తనిఖీలు

ఆత్మకూరు(ఎం) : ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోలీసులు, అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. మండలంలోని కప్రాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి వీడియో రికార్డు చేస్తున్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



మాట్లాడుతున్న గుండు వెంకటనర్సు

మోత్కూరు : సంవత్సరం కాలంగా చేనేత కార్మికులకు చెల్లించాల్సిన చేనేత మిత్ర పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూలు ఖరీదు చేసి చేనేత జౌళి శాఖ కార్యాలయంలో ఇచ్చిన డబ్బులు సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కొప్పుల హరిదీప్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం) : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్‌రెడ్డి రాష్ట్ర మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సమక్షంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి కేటీఆర్ బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, బాషబోయిన ఉప్పలయ్యయాదవ్, యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, ఎంపీటీసీ యాస కవిత, తదితరులు పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్‌ను కలిసిన నాయకులు



గవర్నర్‌గా నియమితులైన ఇంద్రసేనారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న బీజేపీ నాయకులు

రామన్నపేట : త్రిపుర గవర్నర్‌గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డిని బీజేపీ జిల్లా నాయకులు శనివారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య, మల్లికార్జునాచారి, ముగ్గు నర్సింహ ఉన్నారు.

వలిగొండ : త్రిపుర గవర్నర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్ నాయకుడు నల్లు ఇంద్రసేనారెడ్డిని శనివారం బీజేపీ మండల నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో లింగస్వామిగౌడ్, సత్తయ్య, మొగులయ్య, మల్లికార్జున్, నర్సింహ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్ : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకిర్యాలలో శనివారం ఆయన ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. అలాగే రాఘవాపురంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అలాగే పేద ప్రజలకు మేలు జరిగే విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతిపక్షాలకు గిట్టక బీఆర్‌ఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, సర్పంచ్ సుదర్శన్, ఎంపీటీసీ అండాలు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని గెలిపించాలి..

వలిగొండ : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన భార్య పైళ్ల వనిత కోరారు. శనివారం మండలంలోని మల్లెపల్లిలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, పలుసం రమేష్, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, కేసరి రామ్‌రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, పసల అన్నా మేరీ, చెరుకు శివయ్య తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తదితరులు

మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

భువనగిరిరూరల్ : వచ్చే ఎన్నికల్లో పైళ్ల శేఖర్‌రెడ్డిని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి, జెడ్పీటీసీ బీరుమల్లయ్య అన్నారు. శనివారం మండలంలోని బస్వాపురంలో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ కస్తూరి మంజల శ్రీశైలం, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, వైస్‌ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సామల వెంకటేష్, పైళ్ల సత్యనారాయణరెడ్డి, చైర్మన్ ఉడుత శ్రీశైలం, రాసాల శ్రీశైలం, వెంకటనర్సు, శ్రీనివాస్, వినయ్‌కుమార్ నాయకులు తదితరులు ఉన్నారు.



వలిగొండ : మల్లెపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి సతీమణి వనిత

అభివృద్ధి పనులే విజయానికి సోపానాలు

- రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులే బీఆర్‌ఎస్ పార్టీ విజయానికి సోపానాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని నీర్నెముల, జనంపల్లి గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి వారు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడారు. కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీ ముచ్చటగా మూడో సారి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ గెలుపుకోసం ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ముత్యాల కిషన్, నోముల స్వామి, మల్లేశం, వంశీ, లింగయ్య, దొడ్డి నర్సింహ, చిప్పలపల్లి ముత్తయ్య, సుర్వి బాలరాజు, పబ్బు యాదయ్య, రుద్రబోయిన వెంకటేష్, వంగాల రాములు, గట్టు లింగస్వామి, వంగాల నాని, సాయి, పోచబోయిన సైదులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, ముక్కాముల దుర్గయ్య, సత్తయ్య, బద్దుల రమేష్, బొల్లం సతీష్‌యాదవ్, బండ ఉపేందర్‌రెడ్డి, నడిగోటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్న బడుగుల

ఆలేరులో మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తాం



యాదగిరిగుట్ట రూరల్ : వంగపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్ : ఆలేరు నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తన స్వంత గ్రామం మండలంలోని వంగపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దుర్గామాత ఆలయంలో మొదట ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రచారం ప్రారంభించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే, అభివృద్ధి పనులు జరిగాయని, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్, నియోజకవర్గంలో గొంగిడి సునీత మూడోసారి విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి, జిల్లా నాయకులు చంద్రగాని జహంగీర్‌గౌడ్, ఎంపీటీసీ రేపాక మౌనిక, మండల యూత్ అధ్యక్షులు ఎండీ అజ్జు, రాజుగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చిన కృష్ణస్వామి, కానుగు లక్ష్మణ్, అనిల్‌గౌడ్, రాజీవ్, యడపల్లి మహేష్, బండి మహేష్, సీసీ శేఖర్, కానుగు భిక్షంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

రాజాపేట : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జాల తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సర్పంచులు గుంటి మధుసూదన్‌రెడ్డి, ఎడ్ల స్వరూపారాణి రామచంద్రారెడ్డి, మెండు వెంకట్‌రెడ్డి, నాయకులు తిరుమలేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో మున్సిపాలిటీకి సంబంధించిన వార్డుల వారీగా పార్టీ నాయకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక..

మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన కళ్లెట్ల నాగరాజుసాగర్-రాణి దంపతుల ఆధ్వర్యంలో పలువురు శనివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ చింతల మహిపాల్‌రెడ్డి, నాయకులు పస్తం గంగరాములు, భగవంత్‌రెడ్డి, మంగయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా వెంకటేష్

భువనగిరి క్రైం : పట్టణానికి చెందిన న్యాయవాది బొమ్మ వెంకటేష్ యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఆయనకు అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. తమ నియామకానికి సహకరించిన తోటి న్యాయవాదులకు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొబ్బల కేశవరెడ్డి, గోదా వెంకటేష్, ఐలయ్య, నరేష్, ప్రసాద్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించాలి

గుండాల : ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కాయన్నారు. రాబోయే ఎన్నికల్లో అమలుకాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన మోటే యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపించిన రూ.5వేల ఆర్థికసాయాన్ని శనివారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నర్సింహ, బాలేశ్వర్, భాస్కర్, పార్వతమ్మ పాల్గొన్నారు.

పేదల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : పేద వర్గాల కోసం ఆలోచించే కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇచ్చిందన్నారు. రూ.500లకు గ్యాస్ సిలిండర్ పంపిణీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో పాటు, విద్యార్థులకు రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను కరపత్రాల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలుపుతామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో టౌన్ అధ్యక్షుడు ఎజాజ్, సింగిల్ విండో డైరెక్టర్ కె.సాగర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రశాంత్, ఉప్పలయ్య, కలకుంట్ల లోకేష్, శ్రీపాల్‌రెడ్డి, విక్రమ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా నుంచి అర్బన్‌కాలనీ వరకు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున్న ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్‌లో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు చేరడంతో వారికి ఆయన పార్టీ కడువా కప్పి ఆహ్వానించారు. అనంతరం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలందరికి తెలియజేస్తున్నట్లు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గాన్నే కుటుంబంగా భావించి నిరంతరం ప్రజలందరికి అందుబాటులో ఉంటున్నానని, స్థానిక సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్నానని అన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.సోమయ్య, మహ్మద్ నజీర్, కూర వెంకటేశం, పోలిశెట్టి అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.



భువనగిరిటౌన్ : ర్యాలీలో పాల్గొన్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కార్యకర్తలు

ఆశీర్వదించండి ఆలేరును అభివృద్ధి చేస్తా : బీర్ల

తుర్కపల్లి : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదిస్తే ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 10ఏళ్ల పాలనలో ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను అమలు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్, మహిళా శాఖ మండల అధ్యక్షురాలు చైతన్యమహేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజారాంనాయక్, యూత్ జిల్లా కార్యదర్శి వినోద్‌నాయక్, బాలుయాదవ్, పట్టునాయక్, వెంకటేశ్‌గౌడ్, రఘు, అసద్‌బేగ్, ఓంకార్‌గౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యను గెలిపించాలి

యాదగిరిగుట్ట : పదవులు లేకున్నా.. నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న బీర్ల ఐలయ్యను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి బీర్ల అనిత కోరారు. శనివారం పట్టణంలోని ప్రశాంత్‌నగర్, చెక్‌పోస్టు ఏరియా ప్రాంతాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సుడుగు జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, నాయకులు వంగపల్లి అరుణ్, ఆకుల గణేష్, గుడ్ల నరేష్‌కుమార్, సయ్యద్ మహమూద్, సంతోష్ తదితరులున్నారు.



యాదగిరిగుట్టలో ప్రచారం నిర్వహిస్తున్న బీర్ల ఐలయ్య సతీమణి అనిత

కాంగ్రెస్ వైపే ప్రజలు

రాజాపేట : కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు మోటె బాలమల్లేశం అన్నారు. శనివారం మండలంలోని పార్లుపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీర్ల ఐలయ్య చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఐలయ్య గెలుపును ఆపలేవన్నారు. కార్యక్రమంలో నాయకులు గౌర బక్కులు, వీరయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

మోటకొండూర్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు నిర్వహించి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ఎన్నికల హామీలు ప్రజలకు వివరించారు. అదే విధంగా మండల కేంద్రంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు అనంతుల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వంగపల్లి మహేందర్, పచ్చిమట్ల మదార్‌గౌడ్, సుబ్రహ్మణ్యం, గంగపురం మల్లేష్, మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులను తరిమికొట్టాలి

చౌటుప్పల్ : ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేవలం ఓట్ల కోసమే నాటకాలాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులను ఎన్నికల సమయంలో గ్రామాలకు రాకుండా తరిమికొట్టాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజాచైతన్య యాత్రలో ఆయన మాట్లాడారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఆయా గ్రామాల్లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతర కాంగ్రెస్ గ్యారంటీ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పులమయంగా మార్చారని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, కాంగ్రెస్ మహిళా పట్టణ, మండల అధ్యక్షులు అబ్బాసిబేగం, డిల్లీ చంద్రకళ, నాయకులు గూడూరు వెంకట్‌రెడ్డి, కేతరాజు అచ్చయ్య, బత్తుల శ్రీహరి, ముస్కు శ్యాంసుందర్‌రెడ్డి, ఏదుళ్ల అరవింద్ రెడ్డి, పందుల రాజేష్, దయాకర్‌రెడ్డి, లింగస్వామి, వెంకటేశం, తదితరులు ఉన్నారు.



మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

తెలంగాణకు సీఎం కేసీఆరే రక్ష

మోటకొండూర్ : తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆరే రక్ష అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటికి మేనిఫెస్టోను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ఇందిర, కృష్ణ, బాలయ్య, బురాన్, మధు, వెంకటేష్, సుధీర్, మల్లేష్, ప్రశాంత్ ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ప్రచారం చేస్తున్న పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్

భువనగిరి రూరల్ : మండలంలోని రెడ్డినాయక్‌తండా, పచ్చర్లబొడుతండా గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ పరామర్శించి వారికి శనివారం ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వల్లందాస్ ఆదినారాయణ, మహేష్‌నాయక్, కోట మహేందర్, ఒరుగంటి ఆంజనేయులు, మోహన్‌రెడ్డి, పిట్టల రజిత, ఎర్ర శ్రీరాములు, రమేష్‌నాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.

రియల్ మోసాలపై ఫిర్యాదు

ఆలేరురూరల్ : ప్లాట్ల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు బాధితులు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మండలంలోని శ్రీనివాస్‌పురం రెవెన్యూ పరిధిలోని 26ఈ సర్వే నంబర్‌లో స్వయం హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట 2ఎకరాల వెంచర్‌లో నిబంధనలకు విరుద్ధంగా 9,196 చ.గజాలను విక్రయించారన్నారు. సంస్థ సీఎండీగా ఉన్న వంతాల జంగయ్య ఇదే భూమిని తిరిగి మ్యుటేషన్ చేయించుకొని మరో 3,025 చ.గ స్థలాన్ని విక్రయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము కొనుగోలు చేసిన ప్లాట్లకు సంబంధించి ఈసీలు రావడం లేదని, వాస్తవ భూమిని అదనంగా చూపి అక్రమ పద్ధతిల్లో విక్రయాలు జరిపిన సంస్థ సీఎండీ జంగయ్యపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు వాపోయారు.

సెల్‌ఫోన్ అప్పగింత

భువనగిరి క్రైం : పట్టణానికి చెందిన ముదిగొండ కమల్ పగిడిపల్లి గ్రామశివారులో బైక్‌పై వెళ్తుండగా ఇరవై రోజుల క్రితం జేబులో నుంచి సెల్‌ఫోన్ జారిపోయింది. దీంతో బాధితుడు భువనగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మొబైల్ వివరాలు ఐఎంఈఐ నంబర్ ఆధారంగా మొబైల్ ఆచూకీ కనిపెట్టి శనివారం బాధితుడికి రూరల్ పోలీసులు అప్పగించారు.

బతుకమ్మ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక



బతుకమ్మలతో ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత, మహిళా నాయకులు

భూదాన్‌పోచంపల్లి : బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనిత అన్నారు. శనివారం రాత్రి పట్టణంలో టీఆర్ యువసేన గౌరవ అధ్యక్షుడు తడక రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఆమె పాల్గొని స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, భానుమతివిష్ణు, అఖిల బలరాం, కుమార్, రాజేశ్వరీ, రజిత, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, యాదగిరి, పాండు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దుర్గాదేవి నవరాత్రోత్సవాలు



భువనగిరి : పూజలు చేస్తున్న నారాయణరెడ్డి



బీబీనగర్ : పూజల్లో పాల్గొన్న అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం దుర్గాదేవి మండపాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. పట్టణంలోని నల్లగొండ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన దేవి మండపం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొర్ర రాకేష్, నాయకులు రత్నపురం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని రమణేశ్వరంలో రమణానంద మహర్షి ఆధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో శివ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి పలువురు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్‌నర్సింహ ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహాగౌరీ అలంకరణలో దుర్గాదేవి

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం దుర్గాదేవి మహాగౌరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భీమనపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి దంపతులు పాల్గొని పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు శనివారం 6వ రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

సామూహిక అక్షరాభ్యాసం

రామన్నపేట : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండంలోని వెల్లంకి గ్రామంలోని మార్కెండేయ నగర్‌లో శనివారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

దుర్గామాతకు కుంభం ప్రత్యేక పూజలు

వలిగొండ : మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహం వద్ద కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బద్దం సంజీవరెడ్డి, కంకల కృష్ణయ్య, సుధాకర్, సాయి, వెంకన్న పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలో దుర్గామాత మండం వద్ద ఎంపీటీసీ గోళి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమంలో శనివారం కాంగ్రెస్ నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో కాసుల అంజనేయులుగౌడ్, బస్వయ్య, మనోహర్, రఘు, నవీన్, మోయిన్, భార్గవ్, ప్రవీణ్ ఉన్నారు.

రాజాపేట : దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.